రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్‌లో మాట్లాడుతున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. వేదికపై మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యేలు సుంకె రవిశంకర్, కోరుకంటి చందర్, పుట్ట మధు, నాఫ్స్‌కాబ్ మాజీ చైర్మన్ రవీందర్‌రావు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ఆగయ్య తదితరులు



రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్‌లో సమావేశానికి హాజరైన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

రేవంత్ చెంపలేసుకో.. కాళేశ్వరమే ఆదెరువు

- ప్రాజెక్టుపై అబద్ధాలు ప్రచారం చేసిన రేవంత్‌రెడ్డి ప్రజలకు క్షమాపణ చెప్పాలి
- మీరు వద్దన్న మల్లన్నసాగరే ఇప్పుడు హైదరాబాద్ దాహం తీర్చే వరప్రదాయిని
- టీఎస్ మార్పునకు వెయ్యికోట్లా?
- లక్ష కోట్లు పెట్టినా తెలంగాణ అస్తిత్వాన్ని చెరపలేరు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోయిందని.. లక్ష కోట్ల నష్టం వాటిల్లిందని రేవంత్‌రెడ్డి సహా మొత్తం కాంగ్రెస్ నేతలు అధికారం కోసం అబద్ధపు ప్రచారాలు చేసినా ఇవ్వాళ ప్రజల దాహం తీర్చే ఏకైక అస్త్రం కాళేశ్వరమే.. ఎంత విషం చిమ్మినా తెలంగాణ దాహం తీరుస్తున్నది మన కాళేశ్వరమే. మల్లన్నసాగర్ వద్దని మీరు నిరాహార దీక్షలు చేసినా నేడు మహానగర దాహం తీరుస్తున్న వరప్రదాయిని మల్లన్నసాగర్ కాళేశ్వరంలోభాగమే. -కేటీఆర్

హైదరాబాద్/రాజన్న సిరిసిల్ల, జనవరి 4 (నమస్తే తెలంగాణ): కాళేశ్వరం ప్రాజెక్టు వల్లే తెలంగాణ సస్యశ్యామలమైందని, ఇది కేసీఆర్ పుణ్యమేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పునరుద్ఘాటించారు. ప్రాజెక్టు విషయంలో కేసీఆర్‌ను, బీఆర్ఎస్ పార్టీని బదనాం చేసేందుకు రేవంత్‌రెడ్డి సహా కాంగ్రెస్ నేతలంతా కుట్రలు చేశారని, మేడిగడ్డ బరాజ్‌కు పగుళ్లు పడ్డాయంటున్న కాంగ్రెస్ నేతల మెదళ్లకే పగుళ్లు పడ్డాయని ఎద్దేవాచేశారు. భూకంపం వచ్చినా ప్రాజెక్టు చెక్కు చెదరలేదని, 28 లక్షల క్యూసెక్కుల వరద వస్తే కూడా మేడిగడ్డ వద్ద ఎలాంటి ప్రమాదం జరగలేదని స్పష్టంచేశారు. శనివారం సిరిసిల్ల జిల్లా కేంద్రంలో పర్యటించిన కేటీఆర్, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆయా చోట్ల మాట్లాడుతూ రేవంత్ సర్కార్ తీరుపై నిప్పులుచెరిగారు. ఎక్స్ వేదికగానూ ప్రభుత్వ తీరును ఎండగట్టారు. గతంలోనూ కాంగ్రెస్ నేతలే ప్రాజెక్టుపై కుట్రలు చేసి కేసీఆర్‌కు చెడ్డపేరు తేవాలని చూశారని మండిపడ్డారు. ఏడాది గడుస్తున్నా ఎందుకు మరమ్మతులు చేయలేదని నిలదీశారు. మూడు నాలుగు నెలల్లో రిపేర్లు చేసి కోదాడ వరకు బ్రహ్మండంగా సాగు నీరందించే అవకాశమున్నా ఆ పని చేయడం లేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. మేడిగడ్డను రిపేరు చేస్తే యాసంగిలో నీళ్లివ్వాల్సి వస్తుందని, రైతులకు రైతుభరోసా ఇవ్వాల్సి వస్తుందన్న భయం కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టుకున్నదని దుయ్యబట్టారు. గత యాసంగిలో పంటలు ఎండిపోతున్నాయని రైతులు ఆందోళన చెందినా నీళ్లు విడువలేని అసమర్థులు కాంగ్రెస్ పాలకులని విమర్శించారు. నడవలేని పరిస్థితిలోనూ కేసీఆర్ రైతుల కోసం బస్సు యాత్ర చేపట్టారని, నల్లగొండ, వరంగల్, కరీంనగర్, సిరిసిల్లలో పర్యటించారని గుర్తుచేశారు. కృష్ణా నదిపై పెత్తనాన్ని తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రానికి అప్పగించినప్పుడు నల్లగొండలో భారీ బహిరంగ సభపెట్టి గర్జిస్తే రేవంత్‌రెడ్డి దిగొచ్చి లెంపలేసుకున్నారని గుర్తుచేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు పనికి రాదని ప్రచారం చేసినా, తెలంగాణను సస్యశ్యామలం చేసింది కాళేశ్వరమేనని.. రేవంత్‌రెడ్డి సహా కాంగ్రెస్ నేతలంతా ఇప్పటికైనా చెంపలేసుకొని తెలంగాణ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరంపై లక్ష అబద్ధాలు చెప్పినా, అధికారం కోసం నిందించినా ఆఖరికి కాళేశ్వరమే ఆదెరువు అయిందని స్పష్టంచేశారు.

పిచ్చోడి చేతిలో రాయిలా పాలన

'ముఖం బాగాలేక అద్దం పగులగొట్టుకున్న చందంగా కాంగ్రెస్ నిర్వాకం ఉన్నది. కాంగ్రెస్‌కు తెలంగాణ ఏటీఎం అయ్యింది. పరిపాలన పిచ్చోడి చేతిలో రాయిలా మారింది' అని కేటీఆర్ ధ్వజమెత్తారు. రూ.2 లక్షల రుణమాఫీ అయ్యిందని నిరూపిస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటానని సవాల్ విసిరారు. ఎకరానికి రూ.7,500 చొప్పున రైతుభరోసా ఇస్తామని చెప్పిన సీఎం 75 పైసలు కూడా ఇవ్వలేని ఘనుడని ఎద్దేవాచేశారు. ప్రతి పక్షంలో ఉన్నప్పుడు మూడు పంటలకు రైతుబంధు ఇవ్వాలన్న రేవంత్‌రెడ్డి, ఎన్నికల ముందు వరంగల్‌లో రైతు డిక్లరేషన్ అని చెప్పి ఇవ్వాళ రైతును డిక్లరేషన్ ఇవ్వాలంటున్నారని, ఇదెక్కడి నీతి అని దుయ్యబట్టారు. గ్రామాల్లో రైతులు సాగు చేసే వివరాలు అధికారులకు, సర్పంచులకు తెలియదా? అని ప్రశ్నించారు. భూమి ఉన్న ఉద్యోగులకు రైతుభరోసా కట్ చేస్తానంటున్న చీఫ్ మినిస్టర్ కటింగ్ మాస్టర్‌గా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.

కేంద్రాన్ని శాసించే రోజులు వస్తయ్

పార్లమెంటు ఎన్నికల్లో గెలిచిన కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు ఏడాది గడిచినా తెలంగాణకు తెచ్చింది గుండుసున్నా అని కేటీఆర్ విరుచుకుపడ్డారు. చంద్రబాబు, నితీశ్‌కుమార్ కేంద్రంలో చక్రం తిప్పినట్టు ఏదో ఒక రోజు కేసీఆర్‌కు కూడా కేంద్ర ప్రభుత్వాన్ని శాసించే రోజులు వస్తాయని ధీమా వ్యక్త చేశారు. ఏడాదిలో ఎంత దెబ్బతిన్నా కాంగ్రెసోళ్లకు నిద్రలేని రాత్రులు చూపించింది బీఆర్ఎస్ సైనికులేనని స్పష్టంచేశారు. కాంగ్రెస్ నేతలు ఒక్క రోజు కూడా కేసీఆర్ జపం లేకుండా ఉంటలేరని, బీఆర్ఎస్ కార్యకర్తల పని తీరుకు ఇదే నిదర్శనమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రికి లెక్కలు చెప్పే వారు కూడా సరిగా చెప్పడం లేదని ఎద్దేవా చేశారు. 2014లో తెలంగాణ ఏర్పడే నాటికి కాంగ్రెస్ ప్రభుత్వం రూ.369 కోట్ల రెవెన్యూ మిగులుతో బీఆర్ఎస్ ప్రభుత్వానికి అప్పగించిందని, బీఆర్ఎస్ దిగిపోయేనాటికి కాంగ్రెస్ ప్రభుత్వానికి రూ.5,944 కోట్ల రెవెన్యూ మిగులు తోని అప్పగించామని వివరించారు. మంత్రి భట్టి విక్రమార్క రూ.1000 కోట్ల రెవెన్యూ మిగులు ఉన్నదని 2024 బడ్జెట్‌లో చెప్పారని, మిగులు ఉందని చెప్తుంటే నెలకు రూ.4 వేల కోట్ల లోటు ఉన్నది ఏం చేయాలో తోయడం లేదని సీఎం రేవంత్‌రెడ్డి అనడం సిగ్గుచేటని మండిపడ్డారు. ఇలా సీఎం, మంత్రి వేర్వేరు లెక్కలు చెప్పవచ్చునా? అని ప్రశ్నించారు.

మోసమే కాంగ్రెస్ విధానం

కాంగ్రెస్ పార్టీ తెలంగాణతోపాటు కర్ణాటక, హిమాచల్ ప్రదేశ్‌లో ప్రభుత్వాలను నడపడటం లేదని, ఆయా రాష్ట్రాల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను ఎగవేస్తూ సర్కస్ చేస్తున్నదని కేటీఆర్ విమర్శించారు. కర్ణాటకలో ఆర్టీసీ బస్సు టికెట్లపై 15 శాతం ధరను పెంచి ప్రయాణికులను బస్సు కింద పడేయాలని నిర్ణయించిందని దుయ్యబట్టారు. హిమాచల్ ప్రదేశ్‌లో టాయిలెట్ ట్యాక్స్ విధించి ఆ రాష్ట్ర ప్రజలను కడిగి పారేస్తున్నదని, మోసం చేయటమే కాంగ్రెస్ విధానంగా పెట్టుకున్నదని మరోసారి తేలిపోయిందని ధ్వజమెత్తారు. అప్పులపై కాంగ్రెస్ చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొడుతూనే వాస్తవాలను ప్రజలకు వివరించాలని పార్టీ శ్రేణులకు కేటీఆర్ పిలుపునిచ్చారు. సిరిసిల్లలోని తెలంగాణ భవన్‌లో కార్యకర్తలతో మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే వారంతా ప్రేక్షకపాత్ర వహించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలు, అన్యాయాలపై ప్రజల తరఫున పోరాడాలని సూచించారు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని పిలుపునిచ్చారు.

కేసులకు భయపడేది లేదు

కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ కార్యకర్తలపై అక్రమ కేసులు పెడుతూ భయభ్రాంతులకు గురి చేస్తున్నదని కేటీఆర్ మండిపడ్డారు. కేసులు ఎన్ని పెట్టినా బెదిరేది లేదని, కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. కేసులను చూసేందుకు ప్రత్యేకంగా లీగల్ సెల్‌ను ఏర్పాటు చేశామని చెప్పారు. భూముల కబ్జా అని పత్రికల్లో వస్తున్న వార్తా కథనాలను నమ్మవద్దని, రాసిన వార్తలు, కేసులు పెట్టిన అధికారులపైనా హైకోర్టులో దావా వేస్తామని, అవసరమైతే సుప్రీం కోర్టుకైనా వెళ్తామని స్పష్టంచేశారు. సమావేశంలో మాజీ ఎంపీ బోయిన పల్లి వినోద్‌కుమార్, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యేలు సుంకె రవిశంకర్, కోరుకంటి చందర్, పుట్ట మధు, నాఫ్స్‌కాబ్ మాజీ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, జడ్పీ మాజీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చలిమెడ లక్ష్మీనర్సింహారావు పాల్గొన్నారు. అంతకుముందు పద్మనగర్‌లో బీఆర్ఎస్ పట్టణ కార్యదర్శి మ్యాన రవి నివాసానికి వెళ్లి ఆయన కూతురు వివాహం ఇటీవల జరగగా, దంపతులను ఆశీర్వదించారు. పాత్రికేయులు మల్లికార్జున్, ప్రసాద్ రెడ్డి కుటుంబాలను పరామర్శించారు.

భూములు కబ్జా అయ్యాయని పత్రికల్లో వస్తున్న వార్తా కథనాలను నమ్మవద్దు.. భూకంపం లేదు.. లంబకోణం లేదు.. రాసిన వార్తలపై, కేసులు పెట్టిన అధికారులపైనా హైకోర్టులో దావా వేస్తాం. అవసరమైతే సుప్రీం కోర్టుకైనా వెళ్తాం. -కేటీఆర్

ఒక్క అక్షరానికి వెయ్యి కోట్లా?

'వెయ్యి కోట్లు కాదు లక్ష కోట్లు ఖర్చుపెట్టినా తెలంగాణ అస్తిత్వాన్ని చెరపలేవు. నాలుగు కోట్ల గుండెలపై కేసీఆర్ చేసిన సంతకాన్ని మార్చలేవు' అని రేవంత్‌రెడ్డిని ఉద్దేశిస్తూ కేటీఆర్ చురకలంటించారు. 'రైతు భరోసా ఇచ్చింది లేదు.. రుణమాఫీ సక్కగ చేసింది లేదు.. పెన్షన్ పెంచింది లేదు.. ఆరు గ్యారెంటీల అమలుకు దిక్కులేదు. కానీ, ఆగమేఘాలమీద అనవసరమైన వాటి కోసం వేల కోట్ల ఖర్చు పెట్టేందుకు మనసొచ్చిందా?' అని మండిపడ్డారు. అక్షరం మార్పు (టీఎస్ నుంచి టీజీగా) కోసం అక్షరాలా వెయ్యి కోట్ల ఖర్చా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక్క అక్షరానికి అయ్యే వెయ్యి కోట్లతో రాష్ట్రంలో అనేక అద్భుతాలు సృష్టించి ప్రజల కష్టాలను తీర్చే అవకాశం ఉన్నా రేవంత్‌రెడ్డి అహానికి పోయి ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను విస్మరిస్తున్నారని రాహుల్‌గాంధీకి ఎక్స్ ద్వారా నివేదించారు. వెయ్యి కోట్లతో 50 వేల మంది రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ జరిగేదని, 40 లక్షల మంది మహిళలకు రూ.2,500 చొప్పున, 25 లక్షల మంది వృద్ధులకు రూ.4000 చొప్పున పింఛన్ ఇచ్చే అవకాశం ఉండేదని, తులం బంగారం, విద్యార్థినులకు స్కూటీలు అందించే అవకాశం ఉండేదని ఉదహరించారు. కేవలం పంతానికి పోయిన రేవంత్‌రెడ్డి ఒక్క అక్షరానికి వెయ్యి కోట్లు ఖర్చు చేశారని మండిపడ్డారు.

నాట్లు వేసినప్పుడు కేసీఆర్ రైతుబంధు ఇస్తే.. రేవంత్‌రెడ్డి మాత్రం ఓట్లు వేసే ముందు ఇస్తడు. బీఆర్ఎస్ ప్రభుత్వం దాచిపెట్టిన రైతుబంధు పైసలనే రేవంత్‌రెడ్డి ఏడిపించి ఏడిపించి రైతులకు ఇచ్చిండు. ఈ ఏడాదిలో ఒక్కపైసా కూడా రైతులకు ఇవ్వని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మోసాలపై ప్రజలు విసిగిపోతున్నరు. వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తమని చెప్పి ఫ్రీ బస్సు తప్ప ఏంజేసిండ్రో చెప్పాలె. -కేటీఆర్

లోకం పోకడ



చలి వణుకు

	కనిష్ఠం	గరిష్ఠం
మెదక్	6.0°c	35.7°c
ఆదిలాబాద్	6.1°c	30.0°c
రంగారెడ్డి	6.8°c	35.1°c
మహబూబ్‌నగర్	10.5°c	30.0°c
కరీంనగర్	13.0°c	29.0°c
హైదరాబాద్	13.2°c	30.4°c
నిజామాబాద్	13.5°c	33.3°c
వరంగల్	16.0°c	27.0°c
ఖమ్మం	16.0°c	29.0°c
నల్లగొండ	16.0°c	29.0°c

కోహీర్‌లో గజగజ

6 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదు

జహీరాబాద్, జనవరి 4 : సంగారెడ్డి జిల్లాలో చలి పంజా విసరడంతో ప్రజలు గజగజ వణికిపోతున్నారు. ఉత్తరాది నుంచి వీస్తున్న శీతలగాలులతో శనివారం రాష్ట్రంలోనే జహీరాబాద్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. కోహీర్‌లో అత్యల్పంగా 6 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదవగా, న్యాల్‌కల్‌లో 6.3 డిగ్రీలు, మల్చెల్మ 7.3, అల్గోల్ 7.9, సత్వార్ 8.1, మొగుడంపల్లి 8.3, ఝరాసంగం 8.7, జహీరాబాద్‌లో 9.1డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఉదయం 5 నుంచి 8 వరకు పొగమంచుతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.

తొర్రూరులోని బీఆర్ఎస్ కార్యాలయంలో బాధిత కుటుంబాలకు పార్టీ తరఫున ఇన్సూరెన్స్ చెక్కులు అందజేస్తున్న మాజీ మంత్రి దయాకర్‌రావు

సంక్షేమం పట్టని సర్కార్

- పథకాల అమలులో విఫలం
- మాజీ మంత్రి ఎర్రబెల్లి

తొర్రూరు, జనవరి 4 : సంక్షేమ పథకాల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆరోపించారు. శనివారం మహబూబాబాద్ జిల్లా తొర్రూరులోని బీఆర్ఎస్ కార్యాలయంలో జీకే తండా, వెంకటాపురం గ్రామాలకు చెందిన బాధిత కుటుంబాలకు రూ.4 లక్షల ఇన్సూరెన్స్ చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తొర్రూర్ డివిజన్ కేంద్రంలో మున్సిపాలిటీ భవన నిర్మాణానికి స్థలాన్ని కేటాయించినప్పటికీ నిధులు ఇవ్వకపోవడం శోచనీయమని అన్నారు. ప్రజలను మోసం చేయడంలో కాంగ్రెస్ పార్టీకి పెట్టింది పేరని విమర్శించారు. పార్టీని నమ్ముకున్న బీఆర్ఎస్ కార్యకర్తలకు అన్ని విధాలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. దేశంలో పార్టీ కార్యకర్తలను అన్ని విధాలా కాపాడుతున్న ఏకైక పార్టీ బీఆర్ఎస్ అని పేర్కొన్నారు. త్వరలోనే గ్రామాలు, మండలాలు, జిల్లాల్లో కమిటీలతోపాటు అనుబంధ కమిటీలను వేస్తామని తెలిపారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటుతుందని ధీమా వ్యక్తంచేశారు.

కేటీఆర్‌పై దేశంలోనే చెత్త కేసు

అవినీతే లేనప్పుడు కేసు ఎక్కడిది?

రైతుల సంక్షేమంలో షరతులు దుర్మార్గం

మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి

సూర్యాపేటలో మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి, పక్కన మాజీ ఎంపీ బడుగుల

సూర్యాపేట, జనవరి 4 (నమస్తే తెలంగాణ) : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌పై కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టింది దేశంలోనే ఇప్పటివరకు లేనటువంటి ఓ చెత్త కేసు అని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి అన్నారు. ఆ కేసులో ఎవరికీ ఎక్కడా అవినీతి కన్పించడం లేదని తెలిపారు. శనివారం ఆయన సూర్యాపేటలో మీడియాతో మాట్లాడుతూ.. రైతుభరోసాపై రైతులు ప్రశ్నిస్తారనే భయంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం కేటీఆర్‌పై కేసులతో పక్కదారి పట్టించాలని చూస్తున్నదని ఆరోపించారు. రైతు సంక్షేమ పథకాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం షరతులు పెట్టడం దుర్మార్గమని విమర్శించారు. కాంగ్రెస్ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ప్రశ్నిస్తున్నందుకే కేటీఆర్‌పై కాంగ్రెస్ ప్రభుత్వం కేసులు పెడుతున్నదని విమర్శించారు. కేంద్రంలోని మోదీ సహకారంతోనే రేవంత్ కేసులు పెడుతున్నారని, ఇవి చోటేభాయ్, బడే భాయ్ కలిసి ఆడుతున్న నాటకాలని దుయ్యబట్టారు. అక్రమ కేసులు పెడితే చివరకు రేవంత్‌రెడ్డి నేరస్థుడవుతాడని చెప్పారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో చేసిన అప్పులకు సంబంధించి ఆస్తులు, ఆదాయం కనిపిస్తుంటే.. ఏడాదిలో రూ.1.28 లక్షల కోట్లు అప్పు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వంలో డబ్బులు ఎటు పోతున్నాయో ప్రశ్నార్థకంగా మారిందని అన్నారు. అడ్డగోలు అప్పులు చేసి ఏఐసీసీకి కప్పం కడుతున్నదని ఆరోపించారు. కాంగ్రెస్ గత ఎన్నికల ముందు ఇచ్చిన హామీలకు అధికారంలోకి రాగానే కొర్రీలు పెడుతున్నదని మండిపడ్డారు. పూర్తి స్థాయిలో రుణమాఫీ చేయలేదని లెక్కలతో సహా బయట పెడుతామని పేర్కొన్నారు. త్వరలో అమలు చేస్తామంటున్న రైతుభరోసాలో అందరికీ ఇవ్వకపోతే వారి భరతం పట్టాలని రైతులకు పిలుపునిచ్చారు. కేసీఆర్ రైతులను రాజులుగా చూస్తే.. రేవంత్ వారిని దొంగల మాదిరిగా చూస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ ప్రజలకు ఉద్యమాలు, కేసులు, కొట్లాటలు కొత్తకాదని, రాష్ట్రంలో కాంగ్రెస్ దుర్మార్గాలను ఎండగట్టేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. జగదీశ్‌రెడ్డి వెంట మాజీ ఎంపీ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు బడుగుల లింగయ్యయాదవ్ ఉన్నారు.

రేవంత్ పచ్చి బీసీ వ్యతిరేకి

- ఎమ్మెల్సీ కవిత బీసీల పక్షాన నిలబడితే భయమెందుకు?
- బీసీ డిక్లరేషన్ అమలు కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలి
- బీఆర్ఎస్ నేత రామచందర్‌రావు

హైదరాబాద్, జనవరి 4 (నమస్తే తెలంగాణ): ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పచ్చి బీసీ వ్యతిరేకి అని బీఆర్ఎస్ నేత గట్టు రామచందర్‌రావు విమర్శించారు. తమది పాలించే సామాజిక వర్గమని, తమ వర్గమే పాలన సాగించాలని అహంకారపూరితంగా మాట్లాడిన వ్యక్తి రేవంత్‌రెడ్డి అని దుయ్యబట్టారు. శనివారం ఆయన తెలంగాణభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. ఇందిరాపార్క్ వద్ద ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో నిర్వహించిన బీసీ మహాసభ విజయవంతం కావడంతో ప్రభుత్వంలో భయం మొదలైందని చెప్పారు. బీసీల పక్షాన పోరాడుతున్న ఎమ్మెల్సీ కవితను కాంగ్రెస్ నాయకులు ఎందుకు విమర్శిస్తున్నారని ప్రశ్నించారు. 70 ఏండ్లుగా బీసీలకు అన్యాయం చేస్తున్న కాంగ్రెస్ నేతలకు మాట్లాడే హక్కు ఉన్నదా? అని నిలదీశారు. పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్, షబ్బీర్‌అలీ బీసీ డిక్లరేషన్ అమలుచేయాలని ప్రభుత్వంపై ఎందుకు ఒత్తిడి తేవడంలేదని ధ్వజమెత్తారు.

బీసీల ఆత్మగౌరవానికి దన్నుగా నిలుస్తుంటే విమర్శలా?

బీసీల హక్కులు, ఆత్మగౌరవాన్ని సాధించేందుకు మద్దతుగా నిలుస్తున్న కవితన విమర్శించడం సిగ్గుచేటని రామచందర్‌రావు మండిపడ్డారు. 'అసెంబ్లీ ఆవరణలో జ్యోతిరావు పూలే విగ్రహం ఏర్పాటుచేయాలని ఎమ్మెల్సీ కవిత కోరడం తప్పా? బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించాలని అడగటం తప్పా? కామారెడ్డి డిక్లరేషన్‌ను అమలుచేయాలని కోరడం తప్పా? ఇవన్నీ తప్పని కాంగ్రెస్ బీసీ నాయకులు ఒప్పుకుంటారా? బీసీ ద్రోహి అయిన రేవంత్‌రెడ్డికి మద్దతుగా నిలుస్తారా?' అని రామచందర్‌రావు ఆగ్రహం వ్యక్తంచేశారు.

హామీల అమలు కోసం పోరాడుతాం

జనగామ ఎమ్మెల్యే పల్లా

చేర్యాల/మద్దూరు, జనవరి 4 : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు బీఆర్ఎస్ పోరాటం చేస్తుందని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. సిద్దిపేట జిల్లా చేర్యాల, మద్దూరు, ధూళిమిట్ట మండలాల్లో శనివారం ఆయన పర్యటించారు. చేర్యాల టౌన్, చేర్యాల, కొమురవెల్లి, మద్దూరు, ధూళిమిట్ట మండలాలకు చెందిన పలువురికి సీఎంఆర్ఎఫ్, కల్యాణలక్ష్మి చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు అమలు చేయకుండా కమిటీలు, కొర్రీలతో కాలయాపన చేస్తున్నదని విమర్శించారు. ఆరు గ్యారంటీలు, ఇతర హామీలు అమలు చేసే వరకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వదిలేది లేదని స్పష్టం చేశారు. రైతుభరోసాకు మళ్లీ దరఖాస్తులు ఆహ్వానించడం సరికాదని అన్నారు.

నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం

- జాబ్ క్యాలెండర్ విడుదల చేయకుండా కాంగ్రెస్ మోసం
- తేదీలతో ఉద్యోగాల క్యాలెండర్ విడుదలచేయాలి
- సర్వ శిక్ష ఉద్యోగులకు రేవంత్‌రెడ్డి నమ్మకద్రోహం
- బీఆర్ఎస్ నేత రాకేశ్‌రెడ్డి ఆగ్రహం

హైదరాబాద్, జనవరి 4 (నమస్తే తెలంగాణ): సంవత్సరం మారినా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, టీజీపీఎస్సీ తీరు మారడంలేదని, జాబ్ క్యాలెండర్ విడుదల చేయకుండా నిరుద్యోగులను మోసం చేస్తున్నారని బీఆర్ఎస్ నేత ఏనుగుల రాకేశ్‌రెడ్డి విమర్శించారు. పాత సంవత్సరంలో పండుగలు వచ్చాయి కానీ, ఉద్యోగాలు రాలేదని విమర్శించారు. తెలంగాణభవన్‌లో శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్, టీజీపీఎస్సీ ఈ సంవత్సరం కూడా క్యాలెండర్‌ను పండగలతో నింపుతారా? నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తారా? అని ప్రశ్నించారు. జాబ్ క్యాలెండర్‌ను ఉద్యోగాలు, నోటిఫికేషన్ తేదీలతో సహా వెంటనే విడుదలచేయాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ హయాంలో నోటిఫికేషన్లు ఇవ్వగా, ఆయా ఉద్యోగాలను తామే ఇచ్చినట్టు గొప్పలు చెప్పుకుంటూ ప్రభుత్వ సొమ్ము రూ.కోట్లలో వెచ్చించి పత్రికా ప్రకటనలివ్వడం సిగ్గుచేటని విమర్శించారు. ఇప్పటివరకు కాంగ్రెస్ సర్కార్ 12 వేల ఉద్యోగాలు మాత్రమే ఇచ్చి, 50 వేలు ఇచ్చామని చెప్పుకుంటున్నదని మండిపడ్డారు. సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులను చాయ్ తాగే టైంలో రెగ్యులరైజ్ చేస్తామని ఎన్నికల సమయంలో వరంగల్‌లో హామీ ఇచ్చిన రేవంత్‌రెడ్డి.. ఇప్పుడు కేంద్రం పరిధిలోకి వస్తుందంటూ మాట మార్చారని దుయ్యబట్టారు.

వీఆర్వోలు సర్వే పని ఎలా చేస్తారు?

బీఆర్ఎస్ ప్రభుత్వం వివిధ శాఖల్లో పోస్టింగు లిచ్చిన వీఆర్వోలను సర్వేయర్లుగా ఎలా నియమిస్తారని రాకేశ్‌రెడ్డి ప్రశ్నించారు. ఎవరితో ఏ పని చేయించాలో కూడా తెలియని తెలివి తక్కువ సీఎం రేవంత్‌రెడ్డి అని ధ్వజమెత్తారు. డిప్యూటీ సర్వేయర్లుగా వీఆర్వోలను నియమించి ఆ ఉద్యోగాలను కూడా తామే ఇచ్చామని చెప్పుకుంటారని ఎద్దేవా చేశారు.

కళ్యాణమస్తు
..మీ జీవిత భాగస్వామి ఎంపికలో ఆత్మీయ బంధువు

శ్రీ సౌభాగ్య మ్యారేజ్ బ్యూరో
రెడ్డి వధూవరులకు ప్రత్యేకంగా చూడబడును మరియు అన్ని కులముల పెండ్లి సంబంధములకు సంప్రదించండి:
16 Year's Experience
Dr. Smt. Konala Bhagyalakshmi Reddy, Astrologer,
Ex:Telangana Marriage Bureau Association.
H.O.: షాప్ నెం.48, HMDA కాంప్లెక్స్, తార్నాక, హైదరాబాద్
B.O.: Opposite Sai Baba Temple, Dilsukhnagar,
Whatsapp: 9866044439

వధువు కావలెను
★రెడ్డి:28 Yrs, 5'8" Yrs, MS, USA, SWE, 150K, I140, 70 Cr. ప్రాపర్టీ గల వరుడికి USA వధువు కావలెను. 7207930999
★కమ్మ:30 Yrs, 5'9", CA, Accounts Officer, 40 Lakhs P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 9030315599
★కాపు:30 Yrs, 5'10", B.Tech, (IIT), Software, 47 Lakhs P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 9248064777
★మున్నూరుకాపు:29 Yrs, 5'8", M.Tech., (IIT), Software, 20 Lakhs P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 9010051444
★విశ్వబ్రాహ్మిణ్:30 Yrs, 6 Ft, MS, USA, SWE, 90K, H1B గ